4.9.1998 శుక్రవారం 12 పేజీలు సంపుటి: 70 సంచిక: 36 విడిప్రతి రూ. 2.00లు Phone: 327354 Regd. No. HNL 15

# జమీన్‌రైతు


**జమీన్‌రైతు**

**టౌన్ చందాదారులకు మనవి**

నెల్లూరు టౌన్‌లో జమీన్‌రైతు పత్రిక పంపిణీ ఇంతకు ముందు మాదిరి పోస్ట్‌లో కాకుండా, డెలివరీ బాయిస్ ద్వారా జరుగుతోంది. చిరునామాలు దనుక్కోవడం కష్టంతో కూడుకున్నది. అందువల్ల ఒకటి రెండు రోజులు ఆలస్యం జరుగవచ్చు. పత్రిక చేరకుంటే మా కార్యాలయానికి మీ చందా నంబరు, చిరునామా, డోర్‌నంబర్, వీధిపేరు, ఇతర వివరాలు తెల్పి సహకరించండి. సక్రమంగా చేర్చేట్లు చూడగలము. రెండు, మూడు వారాలు మీకు కలుగు ఈ అసౌకర్యానికి మన్నించండి.

**మేనేజరు, జమీన్‌రైతు, నెల్లూరు 524 001, ఫోన్: 327354**


స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు    జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

# తెలుగు ఎమ్మెల్యేల్లో 150 మంది అవినీతిపరులే!

`తెలుగునాడి' పేరుతో తెలుగుదేశం అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పార్టీ వర్గాల ద్వారా చేయించిన సర్వే వివరాల్ని కంప్యూటర్‌లో విశ్లేషించగా 150 మంది ఎంఎల్ఏలు అవినీతి పరులని తేలింది. రాష్ట్రంలోని మొత్తం 294 అసెంబ్లీ నియోజక వర్గాల్లో తెలుగునాడి సర్వే జరిగింది. కంప్యూటర్ విశ్లేషణకు అనువుగా రూపొందించిచబడిన అభిప్రాయ సేకరణ పత్రాల్లోని ప్రశ్నలకు అవును, కాదు సూచిస్తూ పార్టీ కార్యకర్తలు సమాధానాలు పంపారు. సంబంధిత అసెంబ్లీ నియోజక వర్గంలో పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్పీలు, మంత్రులు, మండల అధ్యక్షులు, సహకార మార్కెటింగ్ కమిటీల అధ్యక్షులు, తదితరుల పనితీరు గురించి ప్రశ్నలు రూపొందించ బడ్డాయి.

తెలుగునాడి సర్వే వల్ల తమ నిజ రూపాలు వెల్లడవుతాయని భావించిన ఎమ్మెల్యేలు, మంత్రులు తదితరులు ముందు జాగ్రత్తగా తమ. వర్గీయులచే అనుకూలంగా సర్వేలోని ప్రశ్నలకు సమాధానాలు పంపమన్నారు. అయితే పరీక్షల్లో విద్యార్థులు మాస్ కాపీ కొట్టినట్లు "అనుకూల సమాధానాలన్నీ" పుక్కికి పుక్కిగా వుండటంతో వాటిని కంప్యూటర్ విశ్లేషణకు అంగీకరించలేదు. వైవిధ్యంతో వున్న సర్వే పత్రాలను మాత్రం కంప్యూటర్ ద్వారా విశ్లేషించారు. సుమారు 220 మంది దాకావున్న తెలుగుదేశం ఎమ్మెల్యేల్లో 150 మంది మీద తీవ్ర అభియోగాలు మోపబడ్డాయి. పది మంది ఎమ్మెల్యేల మీద ఆయా నియోజక వర్గాల కార్యకర్తలు క్లీన్ చిట్ ఇచ్చారు. మిగిలిన 60 మంది మీద సరిగా పనిచేయటం లేదని పార్టీ కార్యకర్తల్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కాగా

**తెలుగునాడి కంప్యూటర్**
**తేల్చి చెప్పిన పచ్చి నిజం**

తీవ్ర అభియోగాలు మోపబడిన ఎమ్మెల్యేల్లో చాలా మంది లిక్కర్ స్వాములు ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై కూడా `సారా' అభియోగం మోపబడింది. అక్రమసారా ద్వారా తెలుగు ఎమ్మెల్యేలు లక్షలాది రూపాయల్ని వెనకేసుకుంటున్నారని. చివరకు నాపుసారా తయారీలకు కూడా ఎమ్మెల్యేల అండదండలున్నట్లు సర్వేలో వెల్లడైంది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం నుంచి అక్రమసారా అభియోగం బలంగా మోపబడింది. తెలంగాణాలోని కొందరు ఎమ్మెల్యేలకు నక్సలైట్లతో చాలా దగ్గర సంబంధాలున్నట్లు తెలుగునాడి తెలిపింది. చాలా మంది ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని. లంచాలు మెక్కి ఉన్నతాధికారుల బదలీల పైరవీలు చేయించి డబ్బులు మూటగడ్తున్నట్లు కూడా వెల్లడైంది. జన్మభూమి పనుల్లో ఎమ్మెల్యేలు బినామీ పేర్లతో, వారి బంధువుల ద్వారా కాంట్రాక్టు పనుల్ని నామినేషన్ల ద్వారా తీసుకొని రెట్టింపు అంచనాలు వేసి లక్షలు సంపాదిస్తున్నట్లు కూడా వెల్లడైంది. జన్మభూమి పనుల్లో మిగిలిన డబ్బు ఎక్కువగా ఎమ్మెల్యే వాటా కింద జమ అవుతోందట. అలాగే గూండాగిరి, దౌర్జన్యం, స్త్రీలోలత్వం తదితర విషయాలపై కూడా తమ ఎమ్మెల్యేలపై కార్యకర్తలు అభియోగాలు మోపారట. మంత్రుల్లోకూడా అవినీతి విష బీజాలు వున్నట్లు తెలుగునాడిలో తేలిందని సాక్షాత్తు చంద్రబాబు ఇటీవల పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పేర్కొన్నట్లు వినికిడి. డబ్బు సంపాదనే ధ్యేయంగా పెట్టుకున్న మంత్రుల్ని `గమనించటం' జరుగుతుందని ముఖ్యమంత్రి హెచ్చరించాడట.

తరువాయి 7వ పేజీలో


కృతజ్ఞతలు

**హోటల్ ఊర్వశి**
వెజ్ & నాన్‌వెజ్ రెస్టారెంట్



మా ఆహ్వానాన్ని మన్నించి ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన
**శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారికి, శ్రీ ఆనం జయ కుమార్‌రెడ్డి గారికి**
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
**మా హృదయపూర్వక కృతజ్ఞతలు**
- ప్రొ. పుచ్చలపల్లి శ్రీధర్‌రెడ్డి

**స్పెషల్ ఐటమ్స్**
మొగలాయి చికెన్, గుంటూరు చికెన్, చికెన్ సిక్కర్, డ్రమ్ చికెన్, బెంగుళూరు చిల్లీ, ఊర్వశి స్పెషల్ చికెన్, గోంగూర చికెన్, మందాకిని మటన్, ఊర్వశి స్పెషల్ మటన్, గోంగూర మటన్, గ్రాబ్ కర్రీ, లెమన్ చికెన్

రుచి - శుచికరమైన వెజ్ అండ్ నాన్‌వెజ్ టిఫిన్ మీల్స్‌కు విచ్చేయండి!

ఏ.సి. కూరగాయల మార్కెట్ ఎదురుగా, మద్రాసు బస్టాండు దగ్గర, నెల్లూరు. 3

**సింహపురి ప్రజలకు శుభవార్త**

అన్ని ప్రముఖ కంపెనీల షర్ట్స్, ప్యాంట్స్, టీ-షర్ట్స్ మరియు జీన్స్‌లను లేటెస్ట్ డిజైన్‌లలో -- మీకు అందుబాటు ధరలలో అందించు ఏకైక రెడీమేడ్ షోరూమ్

**Designer's COLLECTION**

మా డిజైనర్స్ కలెక్షన్‌లో వస్త్రాల ఎన్నిక
మీ కు పదికాలాల పాటు మన్నిక
మీ హుందాతనానికి ప్రతీక

**5-9-98న ప్రారంభం**

షాప్ నం. 3, నీలిమా టవర్స్, కుమార్ షర్ట్స్ ప్రక్కన, ఆర్.ఆర్. స్ట్రీట్, నెల్లూరు. 1, ఫోన్: 325494

ప్రారంభోత్సవ శుభసందర్భంగా
**ఒక జీన్స్ కొన్నవారికి-ఒక జీన్స్ ఉచితం!**

ఈ అవకాశం స్టాకు ఉన్నంత వరకు మాత్రమే

అన్ని కంపెనీల షర్ట్స్, ప్యాంట్స్, టీ-షర్ట్స్‌లకు
**15% బంపర్ డిస్కౌంట్**

# ● ● ● అశ్రుతర్పణం ● ● ●



జననం
8.1.1924

మరణం
2.9.1998

మా తండ్రి

## మాగుంట కోదండరామరెడ్డిగారు

(ప్రముఖ మైకా మైనర్, గూడూరు)

స్వల్ప అస్వస్థతకులోనై 2.9.98 తేది బుధవారం స్వర్గస్థులైనారు.

వారు మాపై చూపిన ఆదరణ, అభిమానం, పితృప్రేమ అంతులేనిది. వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, అశ్రుతర్పణం అర్పిస్తున్నాము.

**వారి ఉత్తరక్రియలు**

| | | |
|---|---|---|
| 11.9.98 తేది | శుక్రవారం | శిలాప్రతిష్ఠ (నిలుపు) |
| 12.9.98 తేది | శనివారం | శిలోద్వాసన,పొత్తర్లు |

నెల్లూరు, నవాబుపేట, బంగ్లాతోటలోని మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

కొడుకులు ... కోడళ్ళు

**శ్రీనివాసులురెడ్డి ... సాయిలక్ష్మి**

**శివకోటారెడ్డి ... కామాక్షి**

**ద్వారకనాథ్‌రెడ్డి ... వనమ్మ**

**మహీధర్‌రెడ్డి ... సువర్ణ**

కుమార్తె ... అల్లుడు

**రమణమ్మ ... మెట్టా చంద్రశేఖరరెడ్డి**

మనుమళ్ళు ... మనుమరాళ్ళు